

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కావలి టోల్‌ప్లాజా వద్ద అర్ధరాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు

రూ.2.48లక్షలు నగదు స్వాధీనం



**కావలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** కావలి సమీపంలోని ముసునూరు టోల్ ప్లాజా వద్ద శనివారం అర్ధరాత్రి ఏసిబి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. జాతీయ రహదారిపై వాహనదారుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్నట్లు భారీగా ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అధికారులు కావలి పరిధిలోని రవాణా శాఖ పై ఫొటోస్ పెట్టడం జరిగింది. టోల్ ప్లాజా వద్ద రవాణా శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారి గోపినాయక్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఫిర్యాదులపై నిఘా పెట్టిన నెల్లూరు ఎసిబి డిఎస్పి రామకృష్ణుడు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారి గోపి నాయక్ పై మెరుపు దాడులను నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది. అతని వాహనం నుండి రూ.2,48,800లు అక్రమ నగదును స్వాధీనం చేసుకుని నగదును సీజ్ చేయడం జరిగింది. జిల్లా రవాణాశాఖ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ గోపినాయక్‌తో పాటు లారీ డ్రైవర్, ఇద్దరు హోంగార్డులను అదుపులోకి తీసుకొని ఏసీబీ డీఎస్పీ రామకృష్ణుడు విచారిస్తున్నారు.



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 17.405టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 0, పెన్నా డెల్టా 2000 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం87.284మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నరసింహకొండలో రూ.8.74 కోట్ల సీజీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు

### రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరురూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై కొలువై ఉన్న శ్రీ వేదగిరిలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయాన్ని మరింత దివ్యమైన పుణ్యక్షేత్రంగా తీర్చి దిద్దేందుకు పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరురూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి నరసింహకొండలో రూ. 8.74కోట్ల సీజీఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ వైభవాన్ని మరింత ఇనుమడింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. ఆలయాన్ని మరింత దివ్యమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలోని భక్తులకు, రాష్ట్రంలోని వివిధ ప్రాం తాల నుంచి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ఆలయ అభివృద్ధికి బృహత్తర కార్యాచరణ రూపొందించామన్నారు. ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత పెంచే విధంగా అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భవిష్యత్‌లో నరసింహకొండను మరింత సుందరంగా, ఆధ్యాత్మికంగా, భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి 8కోట్ల 74లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం నియోజకవర్గం ప్రజలకు సంతోషాన్ని కలిగించే విషయం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సహకారంతో దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. భక్తు లకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన, ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యమని పేర్కొన్నారు. శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో రూరల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించేందుకు నిరంతరం కృషి చేసామని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దేవాదాయ శాఖ ద్వారా ఆలయ అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాల అమలు కొరకు ఇప్పటివరకు 13కోట్ల 45లక్షల రూపాయలను కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవ స్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్ రెడ్డి, టిడిపి నాయకులు ఆనం రంగ మయూర్‌రెడ్డి, గిరినాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, మలినేని వెంకయ్య నాయుడు, నగర మాజీమేయర్ నందిమండలం భానుశ్రీ, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయకుమార్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అల్లాబాక్షు, బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, బిజెపి నాయకులు ఈశ్వరయ్య, జనసేన నాయకులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, కాకు మురళిరెడ్డి, అలియా, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, నెల్లూరు రూరల్‌ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట , కుంభాబిషేకములు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు గ్రామంలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయంలో నూతన ద్వజస్తంభ ప్రతిష్ట ,మహా కుంభాభిషేక వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి స్వాగతం పలికారు.

ఈకార్యక్రమం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.సోమవారం ఉదయం 11 గంటలకు మహాకుంభాభిషేకం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరుగుతుందని చెప్పారు. రాత్రి 7 గంటలకు స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి పది గంటలకు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమాలలో సుభాగానంద నాగ సుధాకర్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమాలలో సుభాగనందనాద సుధాకర్‌శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయ చైర్మన్ పూండ్ల శ్రీనివాసులురెడ్డి, ఈవో వరప్రసాద్‌రెడ్డి, రంగనాదం,పూండ్ల శ్రీనివాసులురెడ్డి, చిల్లకూరు వరప్రసాద్‌రెడ్డి, అర్చకులు వల్లూరు జగదీష్ శర్మ, నాగ వెంకటలక్ష్మీ, నరసింహాశర్మ పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ పూండ్ల శ్రీనివాసులురెడ్డి, కమీటి సభ్యులు కందుకూరు రాము, మురిగం చిన మాలకొండయ్య, కొర్నా ఆశాలత, చేజర్ల సుభాషిణి, గోళ్ళ జమునారాణి, ఓజిలి సునీత, ఎక్సె అఫిషియా సభ్యులు ఎన్‌విఎన్‌ఎల్‌ఎన్ శర్మ, పర్యవేక్షించారు. పుట్టా రంగనాధం పలువురు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీతో స్దానిక సంస్దల ఎన్నికల్లో పనిచేయాలి

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** త్వరలో జరగనున్న స్దానిక సంస్దల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బుచ్చిరెడ్డిపాళెంలో పార్టీ కార్యాలయంలో నాయకులతో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమావేశం నిర్వహించారు, ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు స్దానిక ఎన్నికలలో కూటమి అభ్యర్దుల విజయానికి అనుసరించాల్సి న వ్యూహాం వార్డుల వారీగా పార్టీని బలోపేతం చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ది కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని అన్నారు. మీ అందరికోసం 28 వార్డులు చేయించాను, రిజర్వేషన్ల ప్రకారం ఏ వార్డులో ఎవరైతే అభ్యర్దిగా నిలబడతారో మిలిగిన వారందరు వారికి తప్పకుండా సహకరించాలని అన్నారు. ఎవ్వరికి కౌన్సిలర్ అవకాశం రాలేదేఇ నిరాశ చెందవద్దని ఆమె సూచించారు. మనం చేసే రాజకీయాలలో అబద్దాలు, అసత్యాలు ఉండవు,నీతి నిజాయితీలతో రాజకీయాలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కోవూరు నియోజకవర్గాన్ని వివాద రహిత నియోజకవర్గంగా అందిస్తామని చెప్పాం .అయితే ప్రస్తుతం వివాదాల కోవూరు నియోజకవర్గాన్ని పరిపాలిస్తున్నామని అన్నారు. రెండేళ్ల పనితీరు చూశారు. రాబోయే మూడేళ్ళలలో అంతకంటే ఎక్కువ చూస్తారని ఆమె నాయకులకు దైర్యం చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెంలో అనూహ్య అభివృద్దిని సాధించామని ఆమె తెలిపారు. ప్రజలకు మనం చేసిన అబివృద్దిని వివరించాలని అన్నారు.

**వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు** వవ్వేరు గ్రామానికి చెందిన అల్లం శ్రీనయ్యతోపాటు ఆయన అనుచరులు 10 మంది ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యేవారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు,టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు,రూరల్ అధ్యక్షులు జగదీష్, సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, పార్టీ మెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య , బత్తల హరికృష్ణా, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి, వైస్ చైర్మన్ పఠాన్‌నస్రీన్, జొన్నలగడ్డ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో మంత్రి ఆనం భేటీ



**వెంకటాచలం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులోని వెంకయ్య నాయుడు నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. రాజకీయ, సామాజిక అంశాలతో పాటు పలు వ్యక్తిగత, ఆత్మీయ విషయాలపై ఇరువురు చర్చించుకున్నారు. స్వర్ణ భారత్ ట్రస్టులో నేడు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ పురస్కరించుకొని పలువురు కీలక నేతలు జాతీయ ప్రముఖులు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరు కానున్నారు. కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, విజయవాడలో పార్టీకి సంబంధించిన అత్యంత ముఖ్యమైన కార్యక్రమాలు, బాధ్యతల్లో పాల్గొనాల్సి ఉండటంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముందుగానే వెంకయ్య నాయుడుని వ్యక్తిగతంగా కలిసి తన గౌరవాభిమానాలను అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి భేటీ అత్యంత ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## శ్రీ కనకదుర్గమ్మ దసరా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలి,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** కావలి పట్టణం 32వ వార్డు, వడ్డీపాలెం,రైల్వేస్టేషన్ సమీపంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరగరాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక ఆహ్వాన పత్రికను ఆదివారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులందరి ఇళ్లలో దసరా నవరాత్రుల శోభ విలసిల్లాలని, కావలి నియోజకవర్గ ప్రజలపై శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులు,ప్రజలు అమ్మవారిని దర్శించుకుని పూజా, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్‌మెంటన్ విజేతలకు
# ఎమ్మెల్యేచే అవార్డుల ప్రధానం

### ప్రతి విద్యార్థి క్రీడాస్పూర్తిని కలిగి ఉండాలి : ఎమ్మెల్యే



**అల్లూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** : అల్లూరులోని రామక్రిష్ణ జూనియర్, డిగ్రీ కళాశాలలో 12వ సీనియర్ అంతర్‌జిల్లాల బాల్‌బ్యాట్‌మెంటన్ పోటీలు గత మూడు రోజులుగా నిర్వహించారు. ఈ పోటీలకు ఆదివారం ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృడత్వానికి మాత్రమే కాకుండా జీవితంలో క్రమశిక్షణ, పట్టుదలను నేర్పుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగిఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి చేర్చడమే మనందరి లక్ష్యం అన్నారు. ఈ పోటీలు ఏపి బాల్‌బ్యాట్‌మెంటన్ అసోసియేషన్(సాప్), ఎస్‌పిఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతేకాకుండా క్రీడాస్పూర్తిని విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. ప్రతి క్రీడాకారుడు మైదానంలో చూపించే పట్టుదలే మిమ్మలను భవిష్యత్తులో ఉన్నత స్తానాలకు తీసుకెలుతుందని తెలిపారు. క్రీడాకారులు టీమ్‌వర్క్ సమిష్టి కృషి ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర క్రీడాకారులు కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలల్లో పాల్గొని దేశానికి, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. క్రీడాకారుల ఎదుగుదలకు తనవంతు సహయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. అనంతరం పురుషుల విభాగం ప్రకాశం జిల్లా టీమ్ రన్నర్స్, వైజాగ్ టీమ్ మహిళల విభాగం విన్నర్స్‌గా, గుంటూరు జిల్లా టీమ్‌లకు ఎమ్మెల్యేచే మెమోంటోలు, అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాట్ మెంటన్ అసోసియేషన్ ప్రతినిధులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా వెటరన్స్ కప్-2026
### ఫుట్‌బాల్ టోర్నమెంట్

4 పేజీలో



## నేడు కలెక్టరేట్‌లో
# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త - కలెక్టరేట్** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించిన సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు చేసిన ఫిర్యాదుల పరిష్కారంపై వారి అభిప్రాయాలను నేరుగా సేకరించి, పరిష్కార నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను ఫిర్యాదుదారులు స్కాన్ చేసి తమ సమస్య పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణతో పాటు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందడంతో పాటు, సమస్య పరిష్కారమైన అనంతరం సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను నమోదు చేసి ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్
### స్వర్ణ భారత్ ట్రస్ట్ సందర్శనకు విస్తృత ఏర్పాట్లు



**వెంకటాచలం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వర్ణ భారత్ ట్రస్ట్‌ను సందర్శించనున్న నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఈ సందర్భంగా వెంకటాచలంలోని అక్షర విద్యాలయం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో పలు కార్యక్రమాల్లో ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొననున్నారు. ఈ నెల 7వ తేదీ సోమ వారం ఉదయం 11.30 గంటలకు వెంకటాచలంలోని అర్జున గ్రౌండ్ లోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అదే క్యాంపస్‌లోని అక్షర విద్యాలయం అడ్మిన్ భవనానికి వెళ్లనున్నారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి, అడ్మిన్ భవనం నుంచి విద్యార్థులను కలుసుకుని వారికి అభివాదం చేయనున్నారు. ఉదయం 11.45 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య స్కేటింగ్ రింక్/ఆడిటోరియం వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సోమా స్కిల్ డెవల ప్‌మెంట్ సెంటర్‌ను సందర్శిస్తారు.మధ్యాహ్నం భోజన విరామం అనంతరం 1.45 గంటలకు అక్షర విద్యాలయం నుంచి స్వర్ణ భారత్ ట్రస్ట్ కు చేరుకుని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నుంచి అక్షర విద్యాలయానికి, 3.35 గంటలకు అర్జున గ్రౌండ్‌కు చేరుకుని, 3.40 గంటలకు హెలిప్యాడ్ నుంచి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బయలుదేరనున్నారు.

## నేటి నుంచి నూతన పింఛన్లకు దరఖాస్తులు

**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త - కలెక్టరేట్** నూతన ఎన్‌టిఆర్ పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం సూచనలు జారీ చేసింది.07.09.2026 నుండి 16.09.2026 వరకుకొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు ఈ-కెవైసి ధృవీకరణ జరుగుతుందని వివరాలకు సమీపంలోని సచివాలయంను సంప్రదించాలని సూచించారు.

## నేటి నుంచి నూతన పింఛన్లకు దరఖాస్తులు

**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త - కలెక్టరేట్** నూతన ఎన్‌టిఆర్ పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం సూచనలు జారీ చేసింది.07.09.2026 నుండి 16.09 .2026 వరకుకొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు ఈ-కెవైసి ధృవీకరణ జరుగుతుందని వివరాలకు సమీపంలోని సచివాలయంను సంప్రదించాలని సూచించారు.

## గోమాతకు ఆదరణ కరువు




ఉదయగిరి, సెప్టెంబర్6, ప్రభాతవార్త గోవు అన్ని జంతువులలోకి ఉన్నతమైనది పవిత్రమైనది గా భావిస్తారు. పూజలు చేస్తారు. నూతన గృహ ప్రవేశానికి ముందు గోమాతనే ఇంట్లోకి తీసుకొని వెళతారు. తల్లి పలు లేకపోతే పురిటి బిడ్డకు గోవు పాలు తాపిస్తారు. మరొక మాటలో చెప్పాలంటే గోవు మన దేశంలో రాజకీయాలను సైతం ఆశిస్తుంది. గో రక్షక దళాలు కూడా ఉన్నాయి. కానీ ఉదయగిరిలో మాత్రం గోమాతకు ఆదరణ లేకుండా పోయింది.తాగటానికి నీరు, తినటానికి గడ్డి అందుబాటులో ఉండవు. చిత్తు కాగితాలు తింటూ రోడ్డు మీద పడుకునే దుస్థితి ఈ గోమాతలకు నెలకొంది. తల్లి ఆవులకు ఆహారం లేకపోవటం తో లేగ దూడలు పాలు లేక మృత్యు వాత పడుతున్నాయి. పొద్దున్నే ఇంటి ముందు కు వెళ్ళిన గోమాతను పూజిస్తున్నారు కానీ దానికి కనీసం ఒక బకెట్ నీళ్ళు పెట్టి దాహం తీర్చే ప్రయత్నం చేయలేక పోతున్నారు. ఎవరికి డబ్బు అవసరం ఐతే వాడు ఎప్పటికప్పుడు గోవులకు యజమాని అవతారం ఎత్తి విక్రయించటం కూడా ఇక్కడ జరుగుతుంది. ఎంతో చరిత్ర కలిగిన కరువుకు చిరునామాగా మారిన ఉదయగిరి లో గోమాతల పోషణ,రక్షణ రెండూ గాలిలొ కలిసి పోయాయి. జంతు గోమాతల ను నిత్యం పూజించే వాళ్ళు ధార్మిక సంస్థలు, దాతలు ముందుకు వచ్చి వాటి ఆకలి దప్పికలు తీర్చాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## మోబీనా వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**- పెళ్లి కానుకగా రూ.10వేల ఆర్థిక సహాయం**



**ఉదయగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** ఉదయగిరి మండల కేంద్రంలోని శుభమస్తు కళ్యాణ మండపంలో షేక్ జిలాని భాషా కుమార్తె మోబీనా వివాహ మహోత్సవమునకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా నూతన దాంపత్య జీవితంలోకి అడుగుపెడుతున్న వధూవరులు పరస్పర అనురాగం, అవగాహనతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షి స్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షి ంచారు.అనంతరం వధువు కుటుంబ సభ్యులతో ఆ ప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10,000లను పెళ్లి కానుకగా అందజేశారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని కె వి ఆర్ ఫంక్షన్ హాల్‌లో వైసిపి టౌన్ అద్యక్షులు,5 వవార్డు కౌన్సిలర్ షేక్ షాహుల్ కుమారుడు షేక్ షాబాజ్ ఖలీద్‌మొబీన్ వివాహ మహోత్సవంలో మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,వైసిపి రాష్ట్ర కార్యదర్శి ,సర్వేపల్లి నియోజకర్గ పరిశీలకులు వీరిచలపతిరావు,వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గోన్నారు.వధువరూలను ఆశీర్వదించారు.

## వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

### - సిఐ శేఖర్ బాబు

**గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

గూ డూరు పట్టణంలో వినాయక చవితిని ప్రశాం తంగా, సురక్షితంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని గూడూరు పట్టణ సీఐ శేఖర్ బాబు కోరారు. గూడూరు పట్టణంలో వినాయక చవితికి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గూడూరు టౌన్ సీఐ శేఖర్ బాబు తెలియజేశారు. వినాయక చవితికి డీజేలు పర్మిషన్ లేదు అని తెలియజేశారు. అదే విధంగా ఆన్లైన్లో వినాయకుడి మండపం పెట్టేందుకు పర్మిషన్ స్లాట్ బుక్ చేసుకోవాలని తెలియజేశారు. కమిటీ సభ్యులు కచ్చితంగా రాత్రి పూట బొమ్మ వద్ద ఉండాలని తెలియజేశారు. అదే విధంగా శబ్దాలు ఎక్కువగా చేయడం చుట్టుపక్కల వాళ్ళకి ఇబ్బంది కలిగించడం అలాంటివి చేయకూడదని తెలియజేశారు. రాత్రి పది తర్వాత లౌడ్ స్పీకర్లు పెట్టకూడదని తెలియజేశారు ప్రతి ఒక్కరూ నిబంధనలను తప్పకుండా పాటించాల ని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ముగిసిన పునశ్చరణ తరగతులు




**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త - కలెక్టరేట్** జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తిక్కన ప్రాంగణంలో రెండో రోజు ప్రారంభమైన పునశ్చరణ తరగతులు ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ కృత్రిమ మేథ మానవ ప్రయత్నాన్ని సులభతరం చేస్తుందని సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ పేర్కొన్నారు. ఈ విధమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ జర్నలిస్టులు అంది పుచ్చుకోవాలని ఆయన సూచించారు. ఇందువల్ల ప్రొఫెషనల్ స్థాయి మెరుగవుతుందన్నారు. సమావేశంలో ఎ.ఐ. రిసోర్స్ పర్సన్ విజయ కుమార్, ఐజెఎ సెక్రటరీ జనరల్ మరొక రిసోర్సు పర్సన్ డి. సోమసుందర్, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కృత్రిమ మేధ (ఎ.ఐ.) పై విజయ కుమార్ కుర్రా తమ ప్రసంగాన్ని కొనసాగించారు. ఛాట్ జిపిటికు సరైన ప్రశ్నలు సంధించడం పై నే సరైన సమాచారం జర్నలిస్టులు పొందవచ్చని ఎఐ ట్రైనర్ విజయ కుమార్ తెలిపారు. నెల్లూరు జిల్లా గ్రామీణ విలేఖరులకు రెండోరోజు (ఆదివారం) నిర్వహించిన పునశ్చరణ తరగతుల్లో కృత్రిమ మేథ అంశంపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సహాయంతో వివరించారు. జర్నలిస్టులు తాము రిపోర్టులు రాసేటప్పుడు అవసరమైన ముఖ్య సమాచారాన్ని, గణాంకాలతో సహా పొందవచ్చన్నారు. సరైన ప్రశ్నలు అడిగేందుకు విష్పర్ ఫ్లో అనే యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా తెలుగులో మాట్లాడి మన సమాచారానికి అవసరమైన సూచనలు ఇవ్వడం సులువవుతుందన్నారు. ఈ యాప్ జర్నలిస్టులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. అయితే, పెర్ప్లెక్సిటి అనేది ఛాట్ జిపిటికి మించిన నాణ్యతతో రీసెర్చ్ చేసి మనం కోరిన సమాచారాన్ని అందిస్తుందని తెలిపారు. వీటన్నిటికీ మించి క్లాడ్‌ని వినియోగించి మరింత సులభంగా సమాచారాన్ని పొందవచ్చన్నారు. దీన్ని మన సిస్టంలకు, ఫోనులకు అనుసంధానం చేసుకోవచ్చన్నారు. ఔట్ స్కిల్ వెబ్ సైట్ నుంచి ఉచిత తరగతులు ద్వారా క్లాడ్ వినియోగంపై అవగాహన పెంచుకోవచ్చన్నారు. నిరంతర వినియోగంతో మరింత నైపుణ్యం సాధించవచ్చన్నారు. అదే విధంగా, నోట్ బుక్ ఎల్ ఎం వినియోగించడం ద్వారా వివిధ వెబ్ సైట్లు, వివిధ రిపోర్టులను శోధించి మనకు సమాచారాన్ని అందిస్తుందన్నారు. రెండు రోజుల పునశ్చరణ తరగతుల్లో విన్న అంశాలను ఆచరణలో పెట్టి జర్నలిస్టులుగా మెరుగైన ఫలితాలు సాధించాలని సి. ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ కోరారు. రెండు రోజుల పునశ్చరణ తరగతుల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ పూర్తి క్రమశిక్షణతో రెండు రోజులు జరిగిన తరగతుల్లో పాల్గొని విజయవంతం చేసినందుకు నెల్లూరు గ్రామీణ విలేఖరులకు ధన్యవాదాలు తెలిపారు. ఆయా అంశాల్లో నిష్ణాతులైన సీనియర్ జర్నలిస్టులు, ఫాకల్టీ సభ్యులు ద్వారా పునశ్చరణ తరగతులు నిర్వహించామన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో నెల్లూరు సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్, నెల్లూరు విశాలాంధ్ర బ్యూరో ఛీఫ్ కె. దయా శంకర్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పునశ్చరణ తరగతుల్లో పాల్గొన్న గ్రామీణ విలేఖరులకు మీడియా అకాడమీ ఛైర్మన్ సర్టిఫికేట్లు, అకాడమీ ప్రచురించిన పుస్తకాలు అందించారు.

# మందుబాబులు, జూదరులకు అడ్డాగా తహశీల్దార్ కార్యాలయం







**: తలుపులు, కిటికీలు, ఇనుప పెట్టెల దొంగతనం**

**: అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం**

**: పట్టించుకోని అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం**

**కొడవలూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ప్రజలకు సేవలు అందించాల్సిన ఒక ప్రభుత్వ కార్యాలయం కాలక్రమేణా నిర్లక్ష్యానికి గురై. నేడు మందుబాబులు, జూదరులకు సురక్షిత అడ్డాగా మారుతోంది. నెల్లూరు జిల్లా కొడవలూరులోని తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరి పూర్తిగా నిరాదరణకు గురైంది. పర్యవేక్షణ కరువవడంతో ఈ కార్యాలయం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధ్వంసమైన భవనం.

**దోచుకెళ్తున్న దొంగలు:** నిర్వహణ లేకపోవడంతో కొడవలూరు తహశీల్దార్ కార్యాలయ భవనం దెబ్బతిని శిథిలావస్థకు చేరింది. ఇదే అదనుగా భావించిన దుండగులు కార్యాలయంలోని తలుపులు, కిటికీలు, విలువైన ఇనుప పెట్టెలను దొంగిలిం చుకుపోయారు. రాత్రి వేళల్లో ఈ కార్యాలయ ప్రాంగణం మందుబాబులకు, జూదం ఆడేవారికి ప్రధాన వేదికగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు.

**భయభ్రాంతుల్లో స్థానికులు:** కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఎల్లప్పుడూ సంచారం ఉండాల్సిన చోట. చీకటి పడితే చాలు అసాంఘిక శక్తుల బెడద ఎక్కువ వుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలో మద్యం సీసాలు, వ్యర్థాలు పేరుకుపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నా, ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు.

అధికారులు స్పందించాలి: ఇప్పటికైనా జిల్లా అధికారులు, తహశీల్దార్ స్పందించి శిథిలావస్థకు చేరిన ఈ కార్యాలయంపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. భవనాన్ని పునరుద్ధరించడమో లేదా నూతన భవనాన్ని నిర్మించడమో చేసి, రాత్రి సమయాల్లో గస్తీ ఏర్పాటు చేయాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గుంతలమయం.. మూడేళ్ల నరకం!

**:యల్లాయపాలెం-కోవూరు రహదారికి మోక్షమెన్నడో?**

**: 3 కిలోమీటర్ల మేర అధ్వానంగా.. రైతులు, ప్రయాణికులకు తప్పని తిప్పలు**

**కొడవలూరు,సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** అభివృద్ధికి ఆమడదూరంలో.. అధికారుల నిర్లక్ష్యనికి నిలువెత్తు నిదర్శనంగా మారింది యల్లాయపాలెం-కోవూరు రహదారి. యల్లాయపాలెం నుంచి రెడ్డి గుంట మీదుగా కోవూరుకు వెళ్లే కీలక మార్గం కొన్నేళ్లుగా అధ్వానంగా మారింది. మలిదేవి డ్రెయిన్ ను ఆనుకుని ఫ్యాక్టరీ వరకు సుమారు 3 కిలో మీటర్ల మేర రహదారి పూర్తిగా గుంతలమయమైంది. దీంతో రోడ్డుపై గుంతలెక్కడున్నాయో.. రహదారి ఎక్కడుందో తెలియని పరిస్థితి నెలకొంది. వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. రైతన్నలకు అవస్థలు ఈ మార్గం పొడవునా యల్లాయపాలెం రైతులకు చెందిన పంట పొలాలు ఉన్నాయి. రహదారి దెబ్బతినడంతో పంట ఉత్పత్తులను ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో





మార్కెట్లకు తరలించేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల కారణంగా వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే! ఈ రహదారి అందుబాటులో ఉంటే యల్లాయపాలెం నుంచి కోవూరు, నెల్లూరు వైపు రాకపోకలు సులభతరం అవుతాయి. ప్రస్తుతం రహదారి దుస్థితి కారణంగా ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోంది. యల్లాయపాలెం నుంచి దాసరపాలెం మీదుగా రాజుపాలెం వెళ్లే మార్గం సుమారు 5 కిలోమీటర్లు ఉంటుంది. అక్కడి నుంచి నెల్లూరు వైపు వెళ్లేందుకు వీలుంటుంది. అయితే కోవూరు వైపు వెళ్లాలంటే పల్లెపాలెం మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీంతో ప్రయాణికులు అదనంగా సుమారు 15 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. సమయంతో పాటు ఇంధన ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. ఏళ్లుగా విన్నపాలే.. రాకపోకలకు ఎంతో ఉపయోగకరమైన ఈ రహదారిని అభివృద్ధి చేయాలని ప్రజలు, రైతులు ఏళ్లుగా అధికారులను కోరుతున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖల అధికారులు స్పందించి యల్లాయపాలెం-కోవూరు రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రహదారికి మోక్షం కల్పిస్తే రైతుల రవాణా కష్టాలు తీరడంతో పాటు, కోవూరు-యల్లాయపాలెం ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొంటున్నారు.

## సమస్యతో రండి.. పరిష్కారంతో వెళ్లండి :

### తహశీల్దార్ ఏ.లక్ష్మీ ప్రసన్న



**విడవలూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల ప్రజా వేదిక కార్యక్ర మాన్ని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వ హించ నున్నట్లు తహశీల్దార్ ఏ.లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చి, సంబంధిత ఆధార పత్రాలతో వినతులను సమర్పించవచ్చని పేర్కొ న్నారు. ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఏర్పా టు చేసిన ఈ ప్రజా సమస్యల వేదికను మండల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## మధు వృద్ధాశ్రమం నందు డాక్టర్ పుష్పిక జన్మదిన వేడుకలు



**కావలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** కావలి పట్టణ శివారులో ఉన్న ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మధు వృద్ధాశ్రమం నందు ఆదివారం స్థానిక డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ప్రజా వైద్యశాల వైద్య నిపుణులు డాక్టర్ పాటి పుష్పిక నాయుడు జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆశ్రమమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వృద్దులకు కేక్,స్వీట్స్, పండ్లు అందజేసి చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామా మధుసూదన రావు మాట్లాడారు హంగులు, ఆడంబరాలకు వెళ్లకుండా, వృధాఖర్చులు చేయకుండా మా ఆశ్రమంలో వృద్దులు, మానసిక వికలాంగుల మధ్యలో కేక్ కట్ చేయాలి అనుకోవడం,మంచి మనసుతో వృద్దులకు ఒకపూట భోజనం పెట్టాలి అనే ఆలోచన రావడం అభినందనీయం అని తెలియజేశారు. డాక్టర్ పాటి పుష్పిక నాయుడు కి ఆశ్రమం తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సుహాసిని, ఆర్ఎమ్పి వైద్యులు మాధవ,కె.వి సాయి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ సహాయ సభ్యునిగా ఆల్లూరి రవీంద్ర



**ఉదయగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సమన్వయ కమిటీ సహాయ సభ్యునిగా ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన ఆల్లూరి రవీంద్ర నియమితులయ్యారు. జనసేన పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యం, నియోజకవర్గంలో పార్టీ బలోపే తానికి చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆల్లూరి రవీంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలకమైన బాధ్యతను అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఉదయగిరి నియోజకవర్గ పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతను పూర్తి సమర్థతతో, నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమన్వయంతో పనిచేస్తూ, ఉదయగిరి నియోజకవర్గంలో పార్టీకి విజయాన్ని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆల్లూరి రవీంద్ర తెలిపారు.

## మైపాడులో బీజేపీ మండల పదాధికారుల కీలక సమావేశం



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం, మైపాడు పంచాయతీలో భారతీయ జనతా పార్టీ మండల పదాధికారుల సమావేశం మండల అధ్యక్షుడు కైలాసం శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు విచ్చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా నాలుగు ముఖ్యాంశాలపై చర్చించి, అజెండా తీర్మానాలు ఆమోదించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు మండల వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై పదాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తలసేమియా పిల్లల కోసం రక్తదానం చేసిన పోతిరెడ్డిపాలెం యాదవ యువత




**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త – వైద్యం:** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు ఆదివారం పోతిరెడ్డిపాలెం యాదవ యువత ముందుకు వచ్చి నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో రక్తదానం చేశారు. తమ మిత్రుడు శివకృష్ణ జ్ఞాపకార్థం తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచారు. ఈ రక్తదాన కార్యక్రమానికి అశోక్, శేషసాయి, ప్రణయ్, మహిత్, మస్తానయ్య, శ్రీకాంత్, సుదీర్ తదితరులు మోటివేటర్లుగా వ్యవహరించి యువతను రక్తదానం చేసేలా ప్రోత్సహించారు. వీరందరినీ రెడ్ క్రాస్ ప్రతినిధులు శాలువాలు కప్పి సత్కరించి అభినందించారు. తలసేమియా చిన్నారులకు తరచూ రక్తం అవసరమవుతుందని, ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు, అడ్ హాక్ మేనేజింగ్ కమిటీ సభ్యులు చమర్తి జనార్దన్ రాజు యువతను కోరారు.

## సి.ఆర్. ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌కు పీఎంపీ నాయకుల సన్మానం



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త – వైద్యం :** సి.ఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌ను పీఎంపీ అసోసియేషన్ నాయకులు ఆదివారం, నెల్లూరులోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో, మర్యాదపూర్వకంగా కలిశారు.అసోసియేషన్ నాయకులు ఆయనకు పి.ఎం.పి అసోసి యేషన్ 60 సంవత్సరాల సావనీర్‌ను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర పి.యం.పి కోశాధికారి,జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, పీఎంపీ అసోసియేషన్ నిర్వహిస్తున్న సామాజిక చైతన్యం కలిగించే కార్యక్రమాలను ఆయనకు వివరించారు. దీనిపై ఆలపాటి సురేష్ మాట్లాడుతూ పీఎంపీ అసోసియేషన్ నాయకులను అభినందిస్తూ, ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షే మం, వ్యాధుల పట్ల అవగాహన మరియు సామాజిక సేవకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల్లోఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు మీడియా సహకా రం ఎంతో అవసరమని అన్నారు. పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ.జయ ప్రకాష్, గోరంట్ల శేషయ్య, నరసాపురం ప్రసాద్, నంద్యాల మాలిని, ఎం. శ్రీధర్ రావు, బి. శంకర్రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఆత్మకూరు,సెప్టెంబరు6,ప్రభాతవార్త:** ఆత్మకూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం నిల్వలపై ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా తీవ్రతరం చేశారు. ఆదివారం ఆత్మకూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎం.వి.కృష్ణారావు తన సిబ్బందితో కలసి రేవూరు గ్రామంలో అక్రమంగా 10 మద్యం బాటిల్స్‌ను విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశామని విలేకర్ల సమావేశంలో తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు,నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతామని,ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవని కృష్ణారావు హెచ్చరించారు.

## 108 కలశాలతో ఊరేగింపు



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరులోని లక్ష్మీనగర్‌లో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తుల అప్పలాచార్యుల ఆధ్వర్యంలో 108 కలశాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళా భక్తులు మాడవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాత:కాలమునే స్వామివారికి తిరుమంజనం, అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరు ధనుంజయరెడ్డి–రాజ్యలక్ష్మి, తోటిరెడ్డి బ్రహ్మారెడ్డి– లక్ష్మి, నూకల గణేష్ రాజా–హిమబిందు దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కలశాల పూజ

– వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** లక్ష్మీనగర్‌లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాస బహుళ దశమి ఆదివారం పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 108 కలశాలకు ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తుల అప్పలాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా మాడవీధుల్లో భక్తుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.

## వైభవంగా వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవాలు ప్రారంభం



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి మహోత్సవాలు ఆదివారం సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘవాచార్యులు రుత్వికులు శ్రీకాంతాచార్యులు, ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సహస్ర నామార్చన, పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల దయాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు దండి సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు భక్తులు ఉన్నారు.



## నూతన దంపతులకు ప్రసన్న కుమార్ రెడ్డి ఆశీర్వాదం



**కొడవలూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** మండలంలోని పెమ్మారెడ్డిపాళెం గ్రామానికి చెందిన జానా శ్రీనివాసులు–లక్ష్మీప్రసన్న దంపతుల కుమార్తె పూజిత, చందు నూతన దంపతులను మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆదివారం వారి స్వగృహంలో ఆత్మీయంగా కలుసుకుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకుడు వీరే చలపతిరావు పాల్గొన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు చిమటా శేషగిరి, మాజీ సర్పంచి వల్లాపురం నవీన్కు మార్ , వైసీపీ నాయకులు మారంరెడ్డి రంగారెడ్డి, దేవిరెడ్డి సాయిరెడ్డి, జడ్డా సాయి, బోయిన శ్రీనాథ్, లంక శాంసన్, అభిషేక్, అశోక్, సుధాకర్, బండ్ల శ్రీనయ్య, ప్రసాద్, నరసింహారావు, గౌతమ్, అరుణ్, అరత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** కావలి పట్టణ లోని ఎస్ఎంకె కన్వెన్షన్ నందు కొమరా రమణయ్య కుమారుని వివా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో వైసీపీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ వివాహ వేడుకకు కావలి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ షాహుల్ హమీద్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రసన్నపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



**విడవలూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** నల్లపురెడ్డి కుటుంబానికి జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ కుటుంబానికి చెందిన మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని మండల మత్స్యకార నాయకులు కొండూరు శ్రీనివాసులు, కూనాసి జయప్రకాష్, కాటంగారి జయ పాల్, ప్రళయకావేరి బాషా అన్నారు. ఆదివారం విడవలూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వా రు మాట్లాడారు.మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలని ప్రసన్నకుమార్‌రెడ్డి కోరారని తెలిపారు. అయితే వాటిపై సమాధానం ఇవ్వకుండా సాకులు చెబుతూ వ్యక్తిగత విమర్శలకు దిగడం తగదన్నారు. మత్స్యకారులు, గ్రామాల సమస్యల పరిష్కారంపై నాయకులు దృష్టి సారించాలని సూచించారు. 50 ఏళ్లు నిండిన మత్స్యకారులకు పింఛన్లు, బోట్లకు చమురు సబ్సిడీ, గ్రామాల అభివృద్ధి వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని పేర్కొన్నారు. కోవూరు ప్రాంతానికి చెందిన ఓ నాయకుడిపై పేకాట, జూద స్థావరాల విషయంలో వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని, అలాంటి వ్యక్తి ఇతరులపై వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఎవరి వైపు నిలుస్తారో, ఎవరు గెలుస్తారో అప్పుడే తేలుతుందని పేర్కొన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా స్పందిస్తామని మత్స్యకార నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వావిళ్ల వెంకటరమణయ్య, బుచ్చింగారి తిరుపతయ్య, కరిపింగారి శీనయ్య, వావిళ్ల చిన్న గోవిందు, తులసింగారి మోహన్, కాటంగారి జయపాల్ పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లకు నేటి నుండి దరఖాస్తు చేసుకోండి



**ఆత్మకూరు,సెప్టెంబరు6,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధి విధానాలను ఖరారు చేసిందని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ తెలిపారు.ఈనెల 7నుండి 16వ తేదీ లోపు నూతన పెన్షన్ కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కమీషనర్ తెలిపారు. సచివాలయం ద్వారా డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా పెన్షన్ అప్లికేషన్‌లను నమోదు చేసుకోవాలన్నారు. అర్జీదా రులు పెన్షన్ నమోదు చేసినట్లుగా రసీదు తీసుక వాలన్నారు. ఆత్మకూరు మున్సిపాల్టీ పట్టణ పరిధి లోని అనిన సచివాలయాల సిబ్బంది అందరూ సమ న్వయంతో పెన్షన్ కు దరఖాస్తు చేయడానికి వచ్చే వారికి సహకరించాలని గంగాప్రసాద్ తెలిపారు.

## అపస్మా ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం






**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని విజిఆర్ కళ్యాణ మండపంలో అపస్మా ఆధ్వర్యంలో ప్రవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు అవార్డులు ఇచ్చి ఉత్తమ టీచర్స్ అవారుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం అపస్మా నియోజకవర్గ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి అధ్యక్షతన అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణ చైతన్యఎడ్యుకేషనల్ ఇన్స్‌ట్యూట్ డైరెక్టర్ రానా ప్రమోద్‌రెడ్డి, ఎంఇఒ రామకృష్ణా, ఎంఇఒ 2 రత్నంఅపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్ పాల్గోన్నారు. నియోజకవర్గంలోని 33 ప్రవేటు పాఠశాలలో ఉత్తమ పనితీరు కనబరచిన 65 మంది ఉపాధ్యాయులకు సత్కారించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతు ఉపాధ్యాయుడు సమాజానికి ఒక దిశ అని కొనియాడారు. ప్రవేటు పాఠశాలలు ఒక తాటిపై వచ్చి ఉత్తమ పనితీరు కనబరచినఉపాధ్యాయులను సత్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు వల్లే నేడు అనేక రంగాల్లో విద్యార్దులు ఉపాధీ పొందుతు న్నారని తెలిపారు. ఈ రాష్ట్రంలో అత్యధిక శాతం విద్యార్దులతో రాష్ట్ర విద్యలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ఈకార్యక్రమంల అపస్మా జిల్లా కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ట్రెజరర్ కృష్ణా రావు, నియోజకర్గం కార్యదర్శి మల్లేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ రాధికారెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం కరస్పాండెంట్లు రామ సుబ్బారెడ్డి, రవి,శ్రీనివాస్, చిట్టిబాబు, మంజూర్, అహ్మద్, గిరి,మున్న, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి సన్నిధిలో

### అర్చక నివాస భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు పంచాయితీలోని ఆర్ఆర్ నగర్‌లో వెలసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దాతలు బండి లక్ష్మీనరసారెడ్డి 23 లక్షలతో నిర్మించిన భవనాల ను ఎమ్మెల్యే ప్రారంభించారు. బండి సుబ్బమ్మ మఠం పూజారి,వాచ్‌మ్యాన్‌నివాసం ఉండేందుకు భవనం నిర్మించామని దాత బండి లక్ష్మీనర సారెడ్డి తెలిపారు. తన సోదరుడు జనార్దన్‌రెడ్డి నిరంతరం పనులను పర్యవేక్షిస్తు భవనాలు పూర్తి చేశారని తెలిపారు. గతం లో తాము జొన్నవాడశ్రీమల్లికార్జునస్వామి,కామా క్షితాయిఆలయంలోఎన్నోఅభివృద్ది కార్యక్రమాలు చేశామని గుర్తుచేశారు. ఆలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామనిచెప్పారు. మం డలంలోని ప్రజలందరు ఈ ఆలయాన్ని దర్శించుకొని స్వామి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు విద్యుత్ భవన్‌లో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు 0861-2320427 నెంబర్‌లో నిర్వహించబడుతుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. సుధాకర్ తెలిపారు. అలాగే, ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ప్రతి సోమవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సిఎండీ కార్యక్రమాన్ని ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకు 8977716661 నెంబర్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ పి. సుధాకర్ కోరారు.

## నెల్లూరు జిల్లాలో కరువు పీడిత మండలాలకు వెలిగొండ జలాలను తరలించాలి

### - దేవాదాయ శాఖా మంత్రికి బిజెపి నేతల విజ్ఞప్తి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్6, ప్రభాతవార్త** ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు వెలిగొండ జలాలు వచ్చేలా కృషి చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి బీజేపీ సీనియర్ నాయకులు పేర్నాటి రం గారెడ్డి తో కలిసి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆదివారం నెల్లూరులో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెలిగొండను జాతికి అంకితం చేసినందుకు నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంత రైతులు ఆనందిం చారు. అయితే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌కు నీరందడానికి చాలా సమయం పట్టేలా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రని, రైతుల ఆవేదనను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. త్వరి తగతిన నెల్లూరు జిల్లాకు నీరు వచ్చేలా తన వంతు కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారని బిజెపి నేతలు తెలిపారు. పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌కు వెలిగొండ జలాలువచ్చేవరకు రైతుల పక్షాన నిలబడిఫ్లోరైడ్ బాధితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతూనే ఉంటామని బిజెపి నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జిల్లా కూడో టోర్నీ ప్రారంభం



**వింజమూరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త** వింజమూరు ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల నందు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మొదటి కూడో జిల్లాస్థాయి టోర్నమెంట్ ఘనంగా ఆదివారం ప్రారంభమైంది. పాఠశాల కరస్పాండెంట్ సంకె ఐజాక్, రాష్ట్ర వ్యాయామ విద్య మాజీ కార్యదర్శి ఎన్. ప్రభాకర్‌రెడ్డి సంయుక్తంగా టోర్నమెంటు ను ప్రారంభించారు. ఈ టోర్నీలో విజేత లుగా నిలిచిన క్రీడాకారులు ఈనెల 18,19,20వ తేదీలలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి కూడో పోటీలకు ఎంపికై పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కూడో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీను బాబు, కార్యదర్శి నరేంద్ర, కోశాధికారి దిలీప్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, స్టేట్ అబ్జర్వర్ రామకోటిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ భాష. ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే వ్యాయామ ఉపా ధ్యాయులు వెలుగోటి కృష్ణ, తిరుపాలు, అంజయ్య, విజయ్, హరి, ఉదయగిరి నియోజకవర్గ వ్యాయా మ ఉపాధ్యాయులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన కేఎల్ఎఫ్




**కావలి, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** కెఎల్ఎఫ్ జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేటు కళాశాల నందు జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు అయిన కావలి మండలం, సర్వాయిపాలెం జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ హెచ్ఎం తోట వెంకటేశ్వర్లు, బోగోలు మండలం ముంగమూరు జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ హెచ్ఎం డి.విజయ్ కుమార్, కలిగిరి మండలం,కుమ్మర కొండూరు జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ హెచ్ఎం ఎం. ఉమామహేశ్వర శర్మ రావు, కలిగిరి మండలం క్రాకుటూరు జడ్పీ హెచ్ఎస్ హిందీ అధ్యాపకురాలు నున్న హరిత,కుమ్మర కొండూరు జడ్పీ హెచ్ఎస్ హిందీ అధ్యాపకురాలు ఎస్.మాధవి లత,కావలి మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులు సిరి పురం ఎంపీపీ ఉపాధ్యాయులు ఎం.భాస్కర్ నారాయణ, రాముడు పాలెం ఎంపీ యూపీ ఉపాధ్యా యులు ఎస్.వి.రవిచంద్రలను కెఎఫ్ ఆధ్వర్యంలో దృశ్యాల వాలతో పూలమాలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెఎల్ఎఫ్ నిర్వాహకులు షేక్.మునీర్ జాన్, ఒరుగంటి రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, వెంకటరత్నం, ఎం.తిరుమల, రఘురామ్ తదితరులు పాల్గొని మాట్లాడారు గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదని మన పిల్లల భవిష్యత్తుకు ఆశాజ్యోతులు వెలిగించే మార్గదర్శకులు అని తెలియజేశారు. మన పిల్లలకు జ్ఞానాన్ని అందించి,వారిని మంచి వ్యక్తులుగా, బాధ్యతాయుతమైన పౌరులుగా, భవిష్యత్తు ఆశాజ్యోతులుగా తీర్చిదిద్దుతున్న గురువులకు కృతజ్ఞతలు తెలియజేయడం మనందరి బాధ్యత అని తెలిపారు.

## వైభవంగా కళ్యాణోత్సవం





**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీనగర్‌లో వెలసి ఉన్న లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు అప్పలా చార్యుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ విశిష్టతను పాల్గొన్న భక్తులకు వివరించారు. కలియుగ దైవమైన శ్రీ స్వామి వారి కళ్యాణ కార్యక్రమాన్ని కను లారాగాంచినా, చెవులారా విన్నా ముక్తి కలుగుతుందని రుత్వి కులు భక్తులకు వివరించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగాజలాలపై పవిత్రతను అవగాహన పెంచేందుకే

### - సాష్టాంగ నమస్కారం చేస్తూ పాదయాత్ర





**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** గంగాజలాల పవిత్రతను భారతదేశం అంతటా తెలియజెప్పేందుకు ఉపేంద్ర దాస్(52) అనేక వృద్ధుడు మూడు సంవత్సరాల క్రితం 2023, జూన్ 6వ తేదిన గంగోత్రి నుంచి వారణాసి వరకు రహదారిలో సాష్టాంగ నమస్కారం చేస్తూ తన యాత్రను కొనసాగిసు్తన్నారు. ఉపేంద్ర దాస్ యాత్ర ఆదివారం కోవూరుకు చేరుకుంది. ఆయనను సుభాష్‌సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి, ఇతర సభ్యులు స్వాగతించి రామాలయంలో విడిది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపేంద్రదాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ యాత్ర 7 రాష్ట్రాల్లో కొనసాగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ మొత్తం తిరుమల పాదయాత్ర బృందమే ఉపేంద్ర దాస్ యాత్రలకు సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ తమవంతుగా సహకారం అందిస్తూ ముందుకు సాగుతుంది. తన యాత్రలో ఎక్కడా కూడా ఎటువంటి ఆటంకాలు ఎదురుకాలేదన్నారు. ప్రధానంగా గంగా జలాల పవిత్రతను భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేలా తమవంతు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖశాంతులతో వర్ధాల్లాలని ఈ యాత్రను కొనసాగిస్తున్నట్లు ఉపేంద్ర దాస్ తెలిపారు.

## నేతాజీ సుబ్బారెడ్డి మామ పార్థివదేహానికి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి నివాళి



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త – వైద్యం** వైఎస్ఆర్సీపీ జిల్లా అధికార ప్రతినిధి నేతాజీ సుబ్బారెడ్డి మామ, 45వ డివిజన్ కార్పొరేటర్ వేదవతి తండ్రి అయిన కసిరెడ్డి దశరథరామిరెడ్డి మృతి చెందడంతో నెల్లూరు రామ్మూర్తి నగర్‌లోని వారి నివాసానికి వైఎస్ఆర్సీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విచ్చేసి దశరథరామిరెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం దశరథ రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో వారికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మలిశెట్టి జన్మదిన వేడుకలు



**కావలి,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్, కావలి మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక 36వ వార్డ్ నందు మా జీ కౌన్సిలర్ కురపాటి శ్రీనువాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 36 వార్డ్ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో కేకును కట్ చేసి మలిశెట్టికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కూరపాటి శ్రీనివాసులు మాట్లాడారు మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరెన్నో ఉన్నత పదవులు అధిగమిస్తూ నిండు నూరేళ్ల జీవించాలని కోరుకోవడం జరిగిందన్నారు.

## ఘనంగా వెటరన్స్ కప్-2026 ఫుట్‌బాల్ టోర్నమెంట్

### క్రీడలతో ఆరోగ్యం, స్నేహభావం పెంపొందుతాయి: మన్నెమాల సుకుమార్ రెడ్డి



**బిట్రగుంట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బిట్రగుంట రైల్వే గ్రౌండ్‌లో ఆదివారం వెటరన్స్ కప్–2026 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ రాజకీయ నాయకులు మన్నెమాల సుకుమార్ రెడ్డి హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్నెమాల సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. రైల్వేలో పనిచేస్తున్న ప్రస్తుత ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగులు కూడా టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత మరింత బలపడతాయని తెలిపారు. స్థానికంగా ఫుట్‌బాల్ క్రీడకు మరింత ప్రోత్సాహం అందించడంతో పాటు క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించే ఉద్దేశంతో వెటరన్స్ కప్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ జట్లకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడ్డారు. టోర్నమెంట్ ఫైనల్‌లో విజయవాడ, నెల్లూరు జట్లు తలపడగా.. విజయవాడ జట్టు ఒక గోల్‌తో విజయం సాధించి వెటరన్స్ కప్–2026 విజేతగా నిలిచింది. నెల్లూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం విజేత, రన్నరప్ జట్లకు ముఖ్యఅతిథి మన్నెమాల సుకుమార్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే గ్రౌండ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మన్నెమాల సుకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. మైదానం అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

## థ్యాంక్ యూ సీఎం సార్...

### - ఏపీ ఎన్‌జిజివోస్ అసోసియేషన్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు
### - రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్‌కి కృతజ్ఞతలు




**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త – కలెక్టరేట్** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న కీలక నిర్ణయాలపై ఏపీ జేఏసీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఛైర్మన్ బందారుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, మహిళ విభాగ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు వారికి ఎంతో ప్రయోజనం చేకూర్చనున్నాయని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జేఏసీ చైర్మన్ బందారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా జేఏసీ సెక్రటరీ అల్లంపాటి సురేంద్ర రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న నిర్ణయాలు 12వ పిఆర్‌సి చైర్మన్ నియామకానికి అంగీకారం. రెండుడీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించేందుకు నిర్ణయం. 01.07.2024, 01.01.2025 డీఏలను విడుదల చేసేందుకు అంగీకారం. 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవ్‌లను వచ్చే సంక్రాంతి నాటికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేసేందుకు నిర్ణయం. పోలీసులకు ఒక అదనపు సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు అంగీకారం. అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 2027 జనవరి నుంచి అమలు చేసేందుకు నిర్ణయం. 70 ఏళ్లు దాటిన పెన్షనర్లకు 10 శాతం, 75 ఏళ్లు దాటిన వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింపజేయాలని నిర్ణయం. ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు, వచ్చే నెల నుంచి ప్రతి నెలకు సంబంధించిన చెల్లింపును అదే నెలలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు చెల్లించేందుకు అంగీకారం. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిగణించి, ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ప్రభుత్వానికి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జేఏసీ తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోకిరణ్ కుమార్ జి రామకృష్ణ, ఎల్. పెంచలయ్య ఆంజనేయ వర్మ నరసింహం, రాజేంద్రప్రసాద్ సురేష్ సతీష్, వీరబ్రహ్మేశ్వరరావు, నవోదయ, గురవయ్య పిచ్చి బాబు పాల్గొన్నారు.

## ధాన్యం ధరలు పెరగవచ్చు రైతులు నిల్వ చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి



**అల్లూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** అల్లూరు మండలంలో వరికోతలు మొదలైన సందర్భంగా రైతులందరూ వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసు కుంటూ ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలని అ ల్లూరు మండల వ్యవసాయ అధికారి కళా రాణి ఒక ప్రకటనలో తెలియజేశారు. మం డలంలోని రైతులు ఎక్కువశాతం కెఎన్ఎమ్ 1638 వరి రకాన్ని సాగు చేశారని ప్రస్తుతం పుట్టి ధాన్యం ధర రూ.25వేలుగా దళారుల నిర్ణయించి రైతులు వద్ద నుంచి కొనుగోలు ప్రారంభించారు. ఈ విధంగా ధాన్యం ధరలు చివర వరకు కొనసాగాలని రైతాంగం తరపున దేవుని ప్రార్థిస్తున్నానని, వరి కోతలు సమయంలో పుట్టి ధాన్యం దరలు రూ.25వేలు ఉండటం రైతు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగా రోజులు ఏర్పడినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి దన్యవాదాలు తెలిపారు. రైతే రాజు అనే మాట నిజమైన రోజులు కళ్ళ ముందు కనిపిస్తుంటే ఆనందంగా ఉందన్నారు. మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మొదటి ఏడాదే రైతాంగానికి మేలు జరుగుతుంటే నాకంటే సంతోషించేవారు ఎరవు ఉండరని అదే విధంగా డెల్టా మరియు నాన్‌డెల్టా ప్రాంతాలలో మొదటి పంటకు ఆశించిన స్థాయిలో సోమశిల మరియు కండలేరు డ్యాములలో సమృద్ధిగా సాగునీరు లేనందున రెం డో పంటగా పండించిన కెఎన్ఎం 1638 రకాన్ని నిల్వ ఉంచితే ధాన్యం ధరలు పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా పంటలు కోసే ముందు ఆఖరి తడి నీళ్ళు పెటిట తీసివేసే మినుము, పెసరపై పాటుగా ఎదచల్లుకోవాలని తద్వారా రైతులకు ఆదాయం వస్తుందని తెలిపారు. వ్యవసాయశాఖ ఏడి మరియు స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సహకారంతో సబ్సిడీపై మునుము, పెసర విత్తనాలు రైతులకు అందించేందుకు కృషి చేస్తానని మండలంలోని రైతాంగానికి తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు.

## అధికారి ఉదారత..
# సొంత నిధులతో బడికి కొత్త కాంతులు






**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** అధికారం ఉంటే సరిపోదు.. ఆపదలో ఉన్న పేద పిల్లలకు తనవంతుగా అండగా నిలబడాలనే ఉదార మనస్సు ఉండాలని నిరూపించారు ఆర్అండ్‌బీ ఏఈ చంద్రశేఖర్. తనవంతుగా మండలంలో ప్రభుత్వ పాఠశాల ఏదైనా మరమ్మతులలో ఉంటే దానికి నూతన రూపు తేవాలని నిశ్చయించారు. ఈ మేరకు ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ సూచనల మేరకు కోవూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నందలగుంట గిరిజన కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆర్అండ్‌బీ ఏఈ పరిశీలించారు. చుట్టూ ప్రహరీ లేక , కిటికీలు, తలుపులు లేక.. అసంపూర్తిగా ఉన్న ఆ పాఠశాలను చూసి చంద్రశేఖర్ చలించిపోయారు. అరాకొర వసతులతో విద్యార్థుల అవస్థలను ప్రత్యేకంగా పరిశీలించిన ఆయన ఏ విధంగా అయినా ఈ పాఠశాలకు నూతన రూపురేఖలు తేవాలని సంకల్పించారు. గతంలో ఈ పాఠ శాలకు నాడు–నేడు నిధులు మంజూరైనా అవి అరాకొర కావడంతో అసంపూర్తిగానే నిలిచిపోయాయి.

**అసంపూర్తిగానే** దీంతో తరగతి గదుల్లో సరైన గాలి, వెలుతురు, కిటికీలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడు పాఠశాల ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రత నిత్య ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తన సొంత నిధులు సుమారు రూ. 5 లక్షలు పైగా వెచ్చించి పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. దీనికి తోడు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పాఠశాల చుట్టూ ప్రహరీగోడ నిర్మించారు. దీనికి తోడు పాఠశాల విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించేందుకు నాణ్యమైన ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేశారు. రక్షణ గాలి వెలుతురు కోసం నూతనంగా కిటికీలు కూడా ఏర్పాటు చేశారు. పాఠశాల గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయించి పాఠశాలకు కావాల్సినవి దగ్గరుండి చేయించేలా చర్యలు చేపట్టారు. దీంతో ఈ పాఠశాల రూపురేఖలు మారిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా పాఠశాల స్వరూపం మారిపోవడంతో కార్పొరేట్ పాఠశాలకు తీసిపోని విధంగా తమ బడి తీర్చిదిద్దిన ఆర్అండ్‌బీ ఏఈ చంద్రశేఖర్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధ్యత గల అధికారిగా ఆయన చేసి ఈ సేవ ఆదర్శనీయవం

**ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి -2 చెంచులక్ష్మమ్మ**



మాట్లాడుతూ సమాజంలో బాధ్యత గల అధికారిగా ఆయన చేసి ఈ సేవ ఎందరికో ఆదర్శనీ యమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి పూనుకున్న ఆయనకు మండల విద్యా శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలుతెలుపుతు న్నా మన్నారు.



